# రెండో చివర

'రుక్మిణి

పూరీ ప్యాసింజర్లో ఖమ్మం నుండి వస్తున్నాను. క్రిస్టమస్ పోయి రొండ్రోజులే అయిందేమో చలి విపరీతంగా ఉంది! మఫ్లరు తలకి చుట్టుకున్నా, చెవుల్లోనికి మంచు సూదులు గుచ్చినట్లు ఒళ్ళంతా మొద్దుబారిపోతున్నట్లు ఒకటే చలి!!

రైలు కదిలింది మనుషుల మధ్య నిలబడి ఉంటే ఓమేరకు చలి తగ్గినట్లనిపించింది. ఓ ముసలాయన ఓమూలన బీడీ చుట్టపీలుస్తూ చలిని తరిమేయాలనుకుంటున్నాడు.

కూర్చోడానికెక్కడా జాగాలేదు.

కంపార్టుమెంటు అటుచివర ఏవో డబ్బాలు పేర్చివున్నాయి. వాటి ప్రక్క కాస్త ఖాళీవుంది. అక్కడయితే రెండు కాళ్ళూ ఆన్చి "సరిగ్గా" అయినా నిలబడవచ్చు.

నెమ్మదిగా జనాన్ని విరగదోసుకుంటూ అటు కదిలాడు. నా కాలికేదో మెత్తగా తగిలింది. తగిలిన 'పదార్థం' కుయోఁమని గొణిగింది. తలక్రిందికి దింపిచూశాను వణుకుతున్న ఓ ముసిల్దాన్ని ప్రక్కనే నాలుగేండ్ల పిల్ల ఒంటిమీద ఏమీ లేకపోవడంవల్ల దాన్ని గురించి వర్ణించి చెప్పడానికి నాకు బాగనిపించడంలేదు చలికి అది పళ్ళు ఈలగరిచి పట్టుకుంది. "కుయ్యో"మని మళ్ళీ పళ్లు బిగబట్టి ఊరకుంది.

జాలిపడడానికి నాకు ఓపిక లేదు. వాళమీద జాలిపడడంకన్న వీళ్ళను గురించి ఆలోచించడానికి నాకు సరదాగా కుతూహలంగా ఉంటుంది నేను ఓమాదిరి పేరున్న కథా రచయితను కాబట్టి, ఇట్లాంటి వాళ్లు దొరికినప్పుడల్లా వాళ్ళ గురించి ఏదో ప్లాటు ఆలోచించి, కథ అల్లేసి పత్రికలకు పంపుతుంటాను.

నేను నగందూరం వచ్చేసరికి ఎరిగున్న ఒకాయన నన్ను చూసి పలకరింపుగా నవ్వి, తానింకాస్త ముడుచుకుని నేను కూర్చోవడానికింత జాగా చూపించాడు.

"థాంక్స్!"

ఆయన మొహం మతాబాలా వెలిగింది ఆయనిది మాఊరే' పోయినసారి 'టర్మ్‌లో' యం. యల్. ఏ జేశాడు. తర్వాత టికెట్టు దొరక్క ఈసారికి ఊరుకున్నాడు! ఓ అయిదేండ్లు ఎడాపెడా రాజకీయాల్లో తిరిగి అనుభవం సంపాదించాడేమో వ్యవసాయం చేసుకుంటూ ఇంటిపట్టున కూర్చోలేడు. ఏ కొద్ది సమయం దొరికినా ఖమ్మానికి తయారు, అక్కడ వాళ్ళతో వీళ్ళతో పిచ్చాపాటీ మాట్లాడి మళ్ళీ ఏదో ఒక బండికి ఇంటికి

కోరుకుంటాడు. ఆయన కదో వ్యసనం!!

"ఏం సినిమా చూశారేం?"

"అబ్బెబ్బె మిత్రులెవరో నాటకం ఉందంటే రిహార్సల్సు చూద్దానికి వచ్చా నంతే."

ఆయన నవ్వాడు. ఆయనకు నవ్వు ఓ ప్రత్యేకత! ఆయనట్లా నవ్వినపుడు మన కెంతసేపయినా చూడబుద్ధవుతుంది. దాంతోబాటు ఆయన చెప్పే మాటలూ వినబుద్ధవుతాయి.

రైలు వేగాన్ని పుంజుకుంటూ, చలిని లెక్కచేయకుండా పోతుంది.

సరిగ్గా అప్పుడు టికెటు కలెక్టరు వచ్చాడు. "టికెట్ టికెట్" అంటూ అందర్నీ "చెక్ చేస్తున్నాడు.

"లే లే దొంగముండ టికెట్."

ముసిల్ది జాలిగా చూసింది. దాని ప్రక్కనున్న 'కుయ్యో'మన్న పిల్ల భయంగా చూసింది.

"టికెట్ లేదూ నాకు తెలుసు తెలుసే తియ్ పైసలు తియ్!"

"దోర్నకల్ పోవాల్నండి వచ్చే తలికి ఆలస్యమయింది ఇదిగోనండి టికెట్ పైసలు."

దాని నిజాయితీకి నా కాశ్చర్యం వేసింది. ఎందుకంటే అది టి. సి. కాళ్ళా వేళ్ళా పడి బ్రతిమిలాడి తప్పించు


## ఆంగ్లేయబోధిని

పిన్నలు, పెద్దలు ఆంగ్లము రానివారు మా ఆంగ్లేయబోధిని సహాయంతో 60 దినములలో ఆంగ్లము నేర్చుకొనవచ్చును వెల: రూ. 10/-

## తమిళ-తెలుగు స్వబోధిని

తమిళభాష రానివారు మా తమిళ-తెలుగు స్వబోధిని సహాయంతో 35 దినములలో తమిళం నేర్చుకొనవచ్చును వెల: రూ. 3/-

## హిందీ-తెలుగు స్వబోధిని

హిందీ భాషను అతి సులభముగా అందరు 30 దినములలో హిందీ-తెలుగు స్వబోధినిద్వారా అతి త్వరలో నేర్చుకొనవచ్చును. వెల: రూ. 4/-

పై వాటికి పోస్టేజి అదనము.

బాలసరస్వతీ బుక్ డిపో (ఫోన్: 29868) :: మద్రాసు 600 001


జ్యో

ఖంటుందనుకున్నాను?

"నో .నో పెనాల్టీ కట్టాల్సిందే! లేకపోతే పాపటపల్లిలో దింపిపడేస్తాను, లాస్కేల్ తియ్!"

ముసిల్ది పైసల్లేవనిగోల ఎవరూ దానిగోల పట్టించుకునేవాళ్లు లేరు.

టి. సి. దాన్ని ఓ మూలకు నెట్టి, మాదగ్గరకు వచ్చాడు. నేను టికెట్ చూపించాను మాజీ యం. యల్. ఏ గారు నవ్వారు, టి. సి. కూడా సమ్మోహనంగా నవ్వి ఊరుకున్నాడు.

"అరరె. .మైసీజన్ టికెట్ నేనను కుంటూనే ఉన్నాను ఇదో మతిమరుపు అలవాటయింది మరి' అటు వరంగల్ వరకూ ఇటు ఖమ్మం వరకూ ఎపుడూ పనులమీద తిరుగుతానా ఊరికే టికెటు కొనడమెందుకని సీజన్ టికట్లు తీసి వుంచుతా? చిత్రమేవిటంటే . వాటిని వెంట పట్టుకురావడం మరిచిపోతుంటాను

టి సి నవ్వి ఊరుకున్నాడు. తాను అనంతపురంలో పేదలకు భూము లివ్వాలని ఎట్లా గొడవచేసి ఖరారు చేసిందీ ఈయన చెబుతుంటే టి. సి.తో పాటు అందరం వింటూ కూర్చున్నాం.

పాపటపల్లిలో రైలాగింది.

టి సి. మాకు థాంక్స్ చెప్పి, ముసిల్దాన్నీ దాని వెంటవున్న పిల్లనూ బయట ఎముకలను కొరికి పిండిచేసే చలి లోనికి నిర్దయగా గెంటడానికి ఉద్యుక్తుడయ్యాడు. వాళ్లు టి.సి. వంక జాలిగా చలి వంక భయంగా చూస్తూ ఒరిగి మంచున్నారు.

* * *

సార్!

ఇట్లాంటి ముగింపులతో వ్రాసిన కథ పత్రికలా . పాఠకులా అభిమానాన్ని పొంది ఉన్నాయి. కానీ నా కెందుకో ఈసారి ఇట్లాంటి ముగింపు చేయడాని మనసొప్పడంలేదు. కారణాల్లో ఒక ముసిల్దానిమీది జాలికన్నా బయట ఉధృతంగా ఉన్న చలంటే భయంవల్లకావచ్చు

* * *

"అలాగా ఇదుగో ముసిల్దానా ఇంకోసారి టికెటు ముందే కొనుక్కొ బండెక్కు! ఇదుగో రసీదు ఈసారి పెనాల్టీ లేకుండా వదిలిపెడుతున్నా."

ముసిల్ది గొణిగి మూలకు ఒదిగి కూర్చుంది!

"అరరె మైసీజన్ టికెట్ మః మరుపు ఫర్గాటెన్ !

"దట్సాల్ రైట్' ఇవ్వాల్టికి పధ్నాలుగు రూపాయల యాభై పైసలు కట్టండి నో నో ఆర్గ్యుమెంటు ప్లీజ్ ! మీరు సీజన్ టికెట్టు ఇంట్లో మరిచిపోయినందుక్కాదీ పెనాల్టీ టికట్టు కొననందుకు' సారీ నేనేం వినదలుచుకోలేదు!"

మాజీ యం. యల్. ఏ. గారు మొహం కందగడ్డలా చేసుకుని పర్సు తీస్తున్నాడు.

నా కెందుకో అంత చలిలోనూ ఉక్కపోసినట్లనిపించి, కిటికీ అద్దం పైకి లేపాను! చలిగాలి రివ్వున లోపలికి దూసుకు వచ్చింది. ★